

2

## చేతికి వచ్చిన పంట నీటి పాలు


# మనం





## నిజామాబాద్ కామారెడ్డి


గురువారం । 30 । అక్టోబర్। 2025 పేజీలు: 7




# విద్యా సంస్థల్లో అసలు ఏం జరుగుతుంది?

- మార్కులు, ర్యాంకుల పైనేనా దృష్టి
- విద్యార్థులపై ఒత్తిడి సంగతేమిటి..?
- చదువు, ర్యాంకులు ఇవి మాత్రమే సరిపోతాయా..?
- విద్యార్థులకు జీవన నైపుణ్యాల సంగతేమిటి..?
- భావోద్వేగాలు ఇతరులతో పంచుకోలేక విద్యార్థుల విపరీత నిర్ణయాలు





బోధన్, అక్టోబర్29 (మనం న్యూస్): బోధన్ పట్టణం విద్యకు మారుపేరుగా ఉన్నప్పటికీ స్కూళ్లు, కాలేజీల తీరులో ఒక కామన్ లోపం ఉంది. విద్యార్థుల మార్కులు, ర్యాంకులే వారి జ్ఞానాన్ని కొలిచే ప్రమాణాలుగా భావించబడుతున్నాయి. కానీ నిజ జీవితంలో ఎలా బతకాలో, సమస్యలను ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులకు నేర్పడంలో వెనుకబడి ఉన్నాయనేది విద్యావేత్తల అభిప్రాయం. చదువుతోపాటు, నిజ జీవిత సమస్యలను ఎదుర్కోవడంలో విద్యార్థులు విఫలమవుతున్నారు. వారిని ఆ దిశగా మార్గనిర్దేశనం చేయడంలో విద్యాసంస్థలు పెద్దగా చొరవ చూపడం లేదు. సాధారణంగా, ప్రతి విద్యాసంస్థ తన నైపుణ్యాలను, గొప్పతనాన్ని, విద్యార్థుల పట్ల అపార శ్రద్ధ చూపుతున్నట్టుగా ప్రకటనలతో ప్రదర్శిస్తుంది. ఫ్లెక్సీలు, ప్రచార కార్యక్రమాలు మామూలే. ఒకసారి అడ్మిషన్ అయ్యాక, రొటీన్ మొదలవుతుంది, ఉదయం నుండి రాత్రివరకు క్లాసులు, పరీక్షలు, హోంవర్కు. విద్యార్థులకు విరామం దొరకడం కష్టం. దీని వల్ల ఒత్తిడిలో ఉండి సమస్యలు వచ్చినప్పుడు సరైన నిర్ణయాలు తీసుకోవడంలో అవగాహన తగ్గుతుంది. చిన్న సమస్యలు కూడా పెద్దగా

-మిగతా 2లో



## జనసేవలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

- అనారోగ్యంతో ఉన్న బాధితుడికి ఎల్‌ఓసి ఆర్థిక సహాయం

2



## జిల్లాకి క్రొత్తగా 284 ఉజ్వల కనెక్షన్లు మంజూరి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

2



## జిల్లాకి క్రొత్తగా 284 ఉజ్వల కనెక్షన్లు మంజూరి

**– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి, అక్టోబర్ 29 (మనం జిల్లా ప్రతినిధి): జిల్లాకి క్రొత్తగా 284 ఉజ్వల కనెక్షన్లు మంజూరి అయ్యాయని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన తన ఛాంబర్లో జిల్లా ఉజ్వల కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సంధార్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాకి క్రొత్తగా 284 ఉజ్వల కనెక్షన్లు మంజూరి అయ్యాయని తెలిపారు. అర్హత గల లబ్దిధారులు జిల్లాలో ఉన్న ఎల్పిజి డిస్ట్రిబూటర్ వారి కార్యలయంలో దరఖాస్తులు సమర్పించు కోవలసింధిగా సూచించారు. దరఖాస్తులు సమర్పించుటకు తుది గడువు లేదని తెలిపారు. అర్హతగా రేషన్ కార్డ్ వుండి, గ్యాస్ కనెక్షన్ లేని బిపిఎల్ కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కనెక్షన్ పొందిన వారికి గ్యాస్ సిలిండర్, మొదటి రీఫిల్, గ్యాస్ స్టవ్, సురక్ష పైపు, రేగులటర్, ఇన్స్టలేషన్ పూర్తిగా ఉచితంగా అంధించబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, డిసిఎస్ఓ వెంకటేశ్వర్ రావు, డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ సేల్స్ ఆఫీసర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేవలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**– అనారోగ్యంతో ఉన్న బాధితుడికి ఎల్ఓసి ఆర్థిక సహాయం**

కామారెడ్డి టౌన్, అక్టోబర్ 29 ( మనం న్యూస్ ): ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ బుధవారం భిక్నూర్ మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము భాస్కర్ అనారోగ్యంతో బాధపడుతుండగా, నిమ్స్ వైద్యులతో సంప్రదించి మెరుగైన వైద్య సేవల కోసం 2 లక్షల రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసి) మంజూరు చేయించారు. ఇదే విధంగా మాచారెడ్డి మండలం బంజేపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ మంగ్య గారు అనారోగ్యంతో ఉన్న నేపథ్యంలో కూడా నిమ్స్ వైద్యులతో మాట్లాడి 2.50 లక్షల రూపాయల ఎల్ఓసి అందజేశారు. అనారోగ్య సమయంలో పేద ప్రజలకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటూ షబ్బీర్ అలీ ఆదుకుంటున్నారని స్థానిక ప్రజలు ప్రశంసించారు. వైద్య సహాయం వెంటనే అందించడం వల్ల బాధిత కుటుంబాలు ధైర్యం పొందాయని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.



# విద్యా సంస్థల్లో అసలు ఏం జరుగుతుంది?

**మొదటి పేజీ తరువాయి**

అనిపించి విద్యార్థులు తమ భావోద్వేగాలను అదుపులో పెట్టలేక ఇతరులతో పంచుకోలేక తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం లేదా పారిపోవడం జరుగుతుంది. గత కొన్ని నెలల్లో బోధన్లో కొందరు విద్యార్థులు హాస్టల్ నుండి పారిపోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. సురక్షితంగా తిరిగిరావడం నిజంగా అదృష్టం. ఇలా కాకపోతే, బాధ్యత ఎవరిది?

**పిల్లలపై ఒత్తిడిలో తల్లిదండ్రుల పాత్ర ఎంత?**

నేటి చదువులు ఒత్తిడికికారణమవుతున్నాయి అనడంలో సందేహమే లేదు. తల్లిదండ్రులు పిల్లలను మార్కులు సాధించే మరబొమ్మలుగా భావించడం ఒక విపరీత ధోరణి. ఇతరులతో పోల్చి మాట్లాడటం, ఇతర పిల్లల లాగ ర్యాంక్ రావాలని కోరడం, ర్యాంకులు తెచ్చుకోవాలని పిల్లలపై ఒత్తిడి తేవడం సరికాదు. అనుకున్న ర్యాంక్ రాకపోతే వారిని తిట్టడం మాటలతో కించపరచడం వంటి చర్యలు పిల్లలను మానసికంగా కుంగదీస్తాయి. ఇక తల్లిదండ్రులు వారికి మొబైల్ ఫోన్లు అందుబాటులో ఉంచడం వల్ల అరచేతిలో కనిపించే మాయా ప్రపంచమే నిజమనుకుని చుట్టూ ఉన్న వాస్తవ ప్రపంచాన్ని విద్యార్థులు మరిచిపోతున్నారు. దురదృష్టవశాత్తు విద్యార్థుల మానసిక సమస్యలకు సరైన సాయం అందక వారిలో ఒత్తిడిని మరింత పెంచుతుంది. కేవలం చదువు ఒత్తిడి అనే ఒకే



మాటతో అన్ని సమస్యలను కవర్ చేయడం నింద మరొకరిపైకి నెట్టడం సరి కాదు.

**సోషల్ మీడియా ప్రభావం కూడా ఒక కారణం...**

నిరంతరం మొబైల్ ఫోన్ అందుబాటులో ఉన్న పిల్లలకు ఎక్కువ సమయం సోషల్ మీడియాలో గడపడం వల్ల చదువుపై దృష్టి తగ్గుతుంది.ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, టెలిగ్రామ్, వాట్సాప్ వంటి వేదికల్లో విమర్శలు, ట్రోలింగ్ కారణంగా విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. తప్పుడు సమాచారం వల్ల నిజమైన సమాచారాన్ని గుర్తించలేక తప్పు అభిప్రాయాలు ఏర్పడవచ్చు. గంటల తరబడి స్క్రోలింగ్ చేయడం వల్ల మానసిక అభివృధి కుంటుపడుతుంది. ఆత్మవిశ్వాసం తగ్గడం, ఇతరుల లైఫ్స్టైల్తో పోల్చుకుంటూ తాము తక్కువని భావించే పరిస్థితి వస్తుంది. సోషల్ మీడియా వాడకానికి సమయ పరిమితి పెట్టుకొని, చదువుకు సంబంధించిన విషయాలను, ప్రామాణిక సమాచారాన్ని వాడుకోవాలి.ఆటలు,పుస్తక పఠనంవంటి కార్యకలాపాలలో నిమగ్నం అవ్వాలి.

**రెండు వైపులా పదునున్న కత్తి.....**

సోషల్ మీడియా రెండు వైపుల పదునున్న కత్తి. సరిగ్గా ఉపయోగించడం నేర్చుకుంటే ఇది విద్యార్థులు కోరుకున్న లక్ష్యాన్ని ఛేధిస్తుంది. తప్పుగా ఉపయోగిస్తే జీవితాన్ని చావు దెబ్బతీస్తుంది. 'సోషల్ మీడియాను ఉపయోగించాలి... దాని చేతిలో మనం ఉపయోగించబడకూడదు'. కాబట్టి స్కూళ్లు, కాలేజీలు, పేరెంట్స్ అందరూ మారాలి. కేవలం మార్కుల కోసం కాకుండా, పిల్లలు ధైర్యంగా, సమర్థంగా బతకడానికి కావాల్సిన జీవన నైపుణ్యాలు ఇంటా బయట నేర్పాలి. స్కూళ్లలో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. ఇంట్లో, స్కూల్లో పిల్లలు తమ సమస్యలను బహిరంగంగా చెప్ప గలిగే వాతావరణం కల్పించాలి.

పిల్లల భవిష్యత్తు కేవలం ర్యాంకులపై ఆధారపడి ఉండకూడదు. వారిలో ఆత్మవిశ్వాసం, సమస్యల పరిష్కారం, భావోద్వేగాల నియంత్రణ వంటి నైపుణ్యాలను పెంపొందించడం సమాజం, కుటుంబం, విద్యా సంస్థల తక్షణ కర్తవ్యం.

# చేతికి వచ్చిన పంట నీటి పాలు



ఇందల్వాయి, అక్టోబర్ 29 (మనం న్యూస్): ఇందల్వాయి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో చేతికి వచ్చిన వారి ధాన్యం నీటిపాలై ఏరులై పారిందని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆరు మాసాల నుండి శ్రమించి ఎంతో కష్టపడి పండించిన పంట చేతికొచ్చిందని సంబరం పడే రోజే భారీ వర్షం కారణంగా నీటి పాలు కావడం రైతుల ఆశలను నీటి పాలు చేసింది. దీంతో రైతులు తడిచిన వారి ధాన్యాన్ని ప్రభుత్వంమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రంగు మారిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్యపరవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పత్రిక ముఖంగా తెలిపినప్పటికీ కొందరు స్థానిక అధికారులు తరిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సుముఖత వ్యక్తం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి రైతుల పట్ల సానుకూలంగా స్పందించి తడిచిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని పిల్లలను ఆదేశించాలని కోరుతున్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు, పండుగ వార్షిక సెలవుల అమలు చేయాలి.
- జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలి.
- ప్రభుత్వ జీవో ప్రకారం సమాన వేతనాలు ఇవ్వాలి.
- ఏఐటీయూసీ డిమాండ్




కామారెడ్డి టౌన్, అక్టోబర్ 29 ( మనం న్యూస్ ): కామారెడ్డి మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐటీయూసీ నాయకుల వినతిపత్రం సమర్పించింది. కామారెడ్డి జిల్లా మున్సిపల్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే. రవిచంద్ర, రాష్ట్ర కార్యదర్శి వి. జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కమిషనర్ రాజేంద్ర రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ., మున్సిపల్ కార్మికులైన ఎలక్ట్రిషన్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, శానిటేషన్, వాటర్ వరక్స్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు, పండుగ సెలవులు, మహిళా కార్మికుల స్వయం పాలన అమలు చేయాలని, ప్రస్తుత జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. జీవో ప్రకారం సమాన వేతనాలు చెల్లించాలని, లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పి. బాలరాజ్, ఎల్. దశరథ్, ఎం. లక్ష్మణ్, నర్సింగ్ రావు, సుదర్శన్, జి. రాజు, ప్రేమలత, వరుణ్, అంబిక, మేఘ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కొరకు సహకారం



భీంగల్, అక్టోబర్ 29 (మనం న్యూస్): భీంగల్ మండలం పిప్రి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు దుబాయ్ లొద్ది రామన్న ఆలయ కమిటీ సభ్యులు ముందుకు వచ్చారు. కమిటీ సూచన మేరకు ముందుగా సభ్యులు కొందరు పాఠశాల ను సందర్శించి అవసరాలను గుర్తించారు. స్టూడెంట్స్ అత్యవసరం అయిన తాగునీటి సౌకర్యం కొరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు, వాటర్ ట్యాంకుతో పాటు పైప్ లైన్ నిర్మాణం చేయించారు. పాఠశాలలో కంప్యూటర్ల కొరకు ఉన్న వాటిలో చెడి పోయిన బ్యాటరీల స్థానంలో కొత్త వాటిని మార్పించారు. తరగతి గదులకు ఉన్న కిటికీ రెక్కలు మార్పించారు. పాఠశాల అభివృద్ధి కొరకు దాదాపు ఇప్పటికే సుమారు 180000 కమిటీ ఆధ్వర్యంలో ఖర్చు చేశారు. భవిష్యత్తులో పిల్లల కొరకు డెస్క్ బెంచ్ లను కొనుగోలు చేసి స్టూడెంట్స్ కు అందుబాటులోకి తెస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం వాటర్ ప్లాంట్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రైమరీ హెడ్ మాస్టర్లు కరుణాకర్, దిలీప్ వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న దుబాయ్ రామన్న కమిటీ సభ్యులకు ప్రధానోపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా రక్తదానం




కామారెడ్డి టౌన్, అక్టోబర్ 29 ( మనం న్యూస్ ): పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా బుధవారం కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జాగృతి సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. వివిధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, సలహాదారులు, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆటోలపై జరుగుతున్న ట్రాఫిక్ దాడులపై జాగృతి సభ్యులు జిల్లా ఎస్పీతో చర్చించారు. దీనికి ఎస్పీ స్పందిస్తూ., పాత చలాన్ల పరిష్కారానికి, యూనిఫామ్ తదితర అంశాలకు పది రోజుల గడువు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు కుంట రవి, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్కే అల్తాఫ్, ప్రధాన కార్యదర్శి వి.సురేందర్ రావు, ఉపాధ్యక్షులు చెట్కూరి రవి, ఉగ్రవాయి సాయిలు, గడిమిది మహేందర్, కడరి రాజయ్య, కోశాధికారి జె.చక్రదర్ రావు, సలహాదారులు కె.శ్యామయ్య, టీ.బాలు, బండమిది బాలరాజ్, రాము, సుద్దాల నవీన్, కృష్ణమూర్తి, కార్యదర్శి శివలింగం, రైటర్ కందుకూరి సంజీవ చారి, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం

బోధన్ టౌన్, అక్టోబర్ 29 (మనం న్యూస్): బీజేపీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ, నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ నుండి బోధన్ మున్సిపాలిటీ కి 18.7 కోట్లు నిధులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డ్రింకింగ్ వాటర్ మరియు అభివృద్ధి పనుల కొరకు ఇచ్చినందుకు బుధవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ, నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు ధన్యవాదాలు తెలుపుకుంటూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణ బిజెపి అధ్యక్షుడు పసుపులేటి గోపి కిషన్ మాట్లాడుతూ., కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఎంతో కట్టుబడి ఉందన్నారు. పేద ప్రజల కోసం రేషన్ బియ్యం ఉచితంగా ఇవ్వడం, అలాగే చిన్న వ్యాపారుల కొరకు ముద్ర లోన్ సహకారం అందిస్తుందన్నారు. జీఎస్టీ తగ్గించి పేద ప్రజలకు ఎంతో ఊరట కలిగించి ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దని, పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ చొరవతో నిజామాబాద్ పార్లమెంట్లో అభివృద్ధి పరుగులు తీయడంలో ధర్మపురి అరవింద్ కృషి ఎంతో ఉందన్నారు. మాధవ నగర్, అర్సపల్లి ప్లైఓవర్ బ్రిడ్జిలు, రోడ్లు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ స్కూల్స్, ఇలా జిల్లాలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు సాధించడంలో అరవింద్ కు సాటి ఎవరు రాలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వినోద్, పేరుక వెంకటేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఏశాల సూరి, కోశాధికారి పప్పుల వేణు, కార్యదర్శి దేవకట్ట శివ, స్వప్నిల్, చరణ్ , పాండవుల భూమన్న, రాజు, పడాల శ్రీను, కిరణ్, కళ్యాణ్, ప్రవీణ్, శివ, చిన్న, అనిల్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువ ధరలకు విక్రాయిస్తే చర్యలు తప్పవు



రుద్రూర్, అక్టోబర్ 29 (మనం న్యూస్) : ఎంఆర్పి ధర కంటే ఎక్కువ ధరలకు వస్తువులను విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తూనికలు కొలతల శాఖ ఎస్ఐ సందీప్ సూచించారు. రుద్రూర్ మండల కేంద్రంలోని పాల దుకాణ సముదయాలను బుదవారం తూనికల శాఖ ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఏదైనా వస్తువు ఎంఆర్పి ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే దుకాణ యాజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని దుకాణ యజమానులకు సూచించారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం

ఆర్మూర్, అక్టోబర్ 29 (మనం న్యూస్): పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ ఫంక్షన్ హాలులో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ., పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా ముందువరసలో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. మనం చేసే రక్తదానం వలన అత్యవసర సమయంలో, ప్రమాద పరిస్థితుల్లో ఉన్నవారికి, తలసేమియా వంటి వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలవుతుందని తెలిపారు. రక్తదానం ఒక మహత్తరమైన సేవ అని, ఇది మనిషి ప్రాణాలను కాపాడే పవిత్రమైన కార్యం అని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎసిపి వెంకటేశ్వర రెడ్డి, ఆర్మూర్ ఎస్హెచ్ఓ సత్యనారాయణ గౌడ్, భీమ్గల్ సిఐ సత్యనారాయణ, ఆర్మూర్ డివిజన్లోని వివిధ మండలాల ఎస్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పట్టణ యువకులు పాల్గొని రక్తదానం చేశారు.



# మానవత్వం చాటుకున్న ఎస్ఐ భార్గవ్ గౌడ్

- గాయపడిన వ్యక్తికి జీవదాతగా మారిన ఎస్ఐ
- క్షతగాత్రుడిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి ప్రాణం కాపాడిన వైనం
- అమరవీరుల స్ఫూర్తితో మానవత్వం చాటుకున్న ఎస్ఐ
- సేవా మనసుతో ప్రజల మనసు గెలిచిన ఎస్ఐ



ఎల్లారెడ్డి, అక్టోబర్ 29 (మనం న్యూస్): మానవతా విలువలకు ప్రతీకగా నిలిచిన నాగిరెడ్డిపేట ఎస్ఐ భార్గవ్ గౌడ్ మానవతా దృక్పథానికి ఆదర్శంగా నిలిచారు. ఎల్లారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి గేటు సమీపంలో బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహన దారుడు ప్రమాదవశాత్తు కిందపడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. రక్తస్రావంతో నిస్సహాయంగా పడి ఉన్న వాహనదారుడిని గమనించిన ఎస్ఐ భార్గవ్ గౌడ్ క్షణం కూడా ఆలస్యం చేయకుండా తాను ప్రయాణిస్తున్న పోలీస్ వాహనాన్ని ఆపి, స్థానికుల సహకారంతో బాధితుడిని స్వయంగా తానే వాహనంలో ఎక్కించుకుని హుటాహుటిన ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే చికిత్స అందించడంతో బాధితుడు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. అదేవిదంగా పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవ కళ్యాణ మండపంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఎస్ఐ భార్గవ్ గౌడ్ పాల్గొని స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం నాగిరెడ్డిపేట మండలానికి వెళ్తున్న సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుందన్నారు. ఎస్ఐ భార్గవ్ గౌడ్ చూపిన మానవతా ధోరణి, సేవా స్ఫూర్తి ప్రజల ప్రశంసలు పొందుతోంది. రక్తదానం ద్వారా జీవదానం చేసిన ఆయన.. మరొకరి ప్రాణం కాపాడి నిజమైన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ప్రజలు ఆయన చేసిన ఈ మానవతా చర్యను అభినందిస్తూ ఇలాంటి అధికారులు పోలీస్ విభాగానికి గర్వకారణం అంటూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

### హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ఎస్ఐ

ఈ సందర్భంగా ఎస్ఐ భార్గవ్ గౌడ్ ప్రజలకు సందేశమిచ్చారు. హెల్మెట్ లేకపోవడం వల్లే ఆ వ్యక్తి తలకి తీవ్ర గాయం, రక్తస్రావం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ప్రాణ రక్షణలో అది ప్రథమ కవచమని ప్రజలకు ఆయన సూచించారు.



## సోయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభం

బోధన్ రూరల్, అక్టోబర్ 29 (మనం న్యూస్): సోయా పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా సోయా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా బుధవారం బోధన్ మండలంలోని కల్దుర్కి ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ., రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని, సోయాబీన్ పంటకు సరైన మద్దతు ధర లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మార్వో విట్టల్, మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, పీసీసీ డెలిగేట్  గంగా శంకర్, బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, గింజూపల్లి శరత్, కల్దుర్కి సహకార సంఘం పరిధిలోని వివిధ గ్రామాల సభ్యులు, రైతులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కలపను రవాణా చేస్తున్న వాహనం స్వాధీనం



ఇందల్వాయి, అక్టోబర్ 29 (మనం న్యూస్): ఇందల్వాయి ఆటవి రేంజ్ పరిధిలోని రామడుగు గ్రామం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా కలపను తరలిస్తున్న టాటా సుమో వాహనాన్ని స్వాధీనం చేసుకొని అందులో అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను స్వాధీనపరచుకోవడం జరిగిందని ఇందల్వాయి ఆటవి రేంజ్ అధికారి రవి మోహన్ బట్ తెలిపారు. ఈ మేరకు బుధవారం తెల్లవారుజామున నమ్మదగిన సమాచారం మేరకు ఆటవి రేంజ్ అధికారులు తనిఖీలు చేస్తుండగా టాటా సుమో వాహనంలో అక్రమంగా టేకు దుంగలను తరలిస్తున్నారని సమాచారం మేరకు ఆటవిశాఖ అధికారులు తనిఖీ చేయగా వాహనంలో అక్రమంగా తరలిస్తున్న టేకు దుంగలను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఇందల్వాయి రేంజ్ అధికారి రవి మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్వో తుకారాం రాథోడ్, ఎఫ్ఎస్ఓలు అబ్దుల్ అతీక్, భాస్కర్, ఎఫ్బిఓలు నవీన్ రాజ్, ఖదీర్, ప్రవీణ్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.



## బాల్కొండ పోలీస్ స్టేషన్లో రక్తదాన శిబిరం

బాల్కొండ, అక్టోబర్ 29 (మనం న్యూస్):  బాల్కొండ నియోజకవర్గం బాల్కొండ పోలీస్ స్టేషన్లో బుధవారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.,అన్ని దానాల్లో రక్తదానం అత్యుత్తమని, ఒక రక్తబొట్టు మరో ప్రాణానికి ప్రాణాధారమవుతుందని తెలిపారు. పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. శిబిరంలో పోలీసు సిబ్బంది, స్థానిక యువత,సచివాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం 200 మంది నుండి రక్తాన్ని సేకరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సీఐ శేఖర్ రెడ్డి, బాల్కొండ ముప్కాల్ మెండోరా ఎస్ఐలు శైలేందర్, రజనీకాంత్, సుహాసిని, లైన్స్ క్లబ్ సభ్యులు సాగర్ రెడ్డి, గంగాధర్, రాజేందర్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఆయా రాజకీయ పార్టీ నాయకులు, పోలీస్  సిబ్బంది, ప్రజా ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన నాగిరెడ్డిపేట  జర్నలిస్టులు

నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 29 ( మనం న్యూస్ ): బుధవారం నిజామాబాదులోని భూమ కన్వెన్షన్ లో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, ఆత్మకూర్ కు చెందిన ఉమ్మన్నగారి రాజమోహన్ రెడ్డి కుమా రుడు ప్రీతం రెడ్డి వివాహానికి నాగిరెడ్డిపేట జర్నలిస్టులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.





## రక్తదానం ప్రాణదానంతో సమానం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా

ఎల్లారెడ్డి, అక్టోబర్ 29 (మనం న్యూస్): రక్తదానం ప్రాణదానంతో సమానమని కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల భాగంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పోలీస్ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని ముత్యపు రాఘవుల ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి హాజరయ్యారు. ఎల్లారెడ్డి డివిజన్ పోలీస్ సిబ్బంది, సీఐ రాజారెడ్డి ఎస్ఐలు, ప్రజా ప్రతినిధులు, యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ., రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో రక్తం అందక చాలా మంది మృత్యువాత పడుతున్నారన్నారు. యువత సన్మార్గంలో పయనించి శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోలీసులకు సహకరించాలన్నారు. పోలీసులు ప్రజల కోసమే 24 గంటలు విధి నిర్వహణలో ఉంటారన్నారు. రక్తదానం చేయడం ద్వారా చాలా మందికి జీవదానం లభిస్తుందని, ఇది పునర్జన్మతో సమానమని వారు పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం మంచిదన్నారు. అనంతరం మృతి చెందిన పోలీస్ అమరవీరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి  ఎస్సైలు బొజ్జ మహేష్, భార్గవ్, ఆంజనేయులు, ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, దీపక్ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ డివిజన్ జనరల్ సెక్రటరీ జోషి శ్రీధర్, మండల చైర్మన్ జనార్ధన్ రెడ్డి, తలసేమియా సిబ్బంది, రెడ్ క్రాస్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీని సర్వీస్ నుండి తొలగించాలని విద్యార్థి సంఘాల డిమాండ్

- హాజరు పత్రాలలో ఫోర్జరీ సంతకాలు చేసి జీతభత్యాలు పొందేందుకు ప్రయత్నం చేశారని ఆరోపణ.
- గతంలో రెండు సార్లు సస్పెండ్.. విధుల్లో చేరి మరోసారి తప్పిదాలకు పాల్పడ్డా వైనం.
- జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాలు.



కామారెడ్డి టౌన్, అక్టోబర్ 29 ( మనం న్యూస్ ): విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి, హాజరు పత్రాల్లో ఫోర్జరీ సంతకాలు చేసి జీతభత్యాలు పొందేందుకు ప్రయత్నించిన బాలాజీని సస్పెండ్ చేసి సర్వీస్ నుండి పూర్తిగా తొలగించాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఎన్.ఎస్.యు.ఐ, బివిఎం, ఎస్.ఎఫ్.ఐ విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి (డి.ఈ.ఓ) కార్యాలయంలో ఏడి కి ఈ విషయంపై వినతిపత్రం అందించారు. విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ., రాజంపేట మండలంలోని అరెపల్లి తండ ప్రైమరీ పాఠశాల ఎస్.జి.టి టీచర్ బాలాజీ పై గతంలో కూడా రెండు సార్లు సస్పెన్షన్కు గురైనప్పటికీ, కొద్ది రోజుల్లోనే మళ్లీ విధుల్లోకి తీసుకున్నారని, ఇది విద్యా వ్యవస్థ లో ఉన్న లోపాలను వేలెత్తి చూపుతుందని అన్నారు. ఈ విధంగా తిరిగి ఉద్యోగం పొందడం విస్మయం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో పాలుపంచుకున్న అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. హాజరు పత్రాల్లో ఫోర్జరీ సంతకాలు చేసి జీతభత్యాలు పొందేందుకు ప్రయత్నించిన ఎస్.జి.టి టీచర్ బాలాజీ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

ఈ కార్యక్రమంలో భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జివిఎం విఠల్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు ఐరెని సందీప్ కుమార్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు ముదం అరుణ్ కుమార్ పాల్గొన్నారు.



# డిటిడిఓకు వినతి పత్రం అందజేత

బోధన్, అక్టోబర్ 29 (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ., జిల్లాలోని ఎస్టీ బాలబాలికల వసతి గృహాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వసతి గృహాల్లో కిటికీలకు దోమతెరలు, ఫ్యాన్లు లేవని, మరుగుదొడ్ల తలుపులు విరిగిపోయి ఉన్నాయని, పిల్లలకు మెనూ ప్రకారం భోజనం కూడా సమయానికి అందడంలేదని వివరించారు. ఈ నేపథ్యంలో అన్ని ఎస్టీ వసతి గృహాలను అధికారులు స్వయంగా సందర్శించి లోటుపాట్లను తొలగించాలని విన్నవించినట్లు తెలుపారు. డిటిడిఓ ఈ విషయమై సానుకూలంగా స్పందించారని, వసతి గృహాల్లోని లోపాలను వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్రా బన్నీ నాయక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద

- దిగువకు నీటి విడుదల

బాల్కొండ, అక్టోబర్ 29 (మనం న్యూస్):: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ నుంచి వరద పోటెత్తుతోంది. దీంతో అధికారులు బుధవారం ఉదయం పదహారు వరద గేట్లను ఎత్తి గోదావరిలోకి నీటి విడుదలను ప్రారంభించారు. జలాశయంలోకి ప్రస్తుతం 59,654 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తోంది. దీంతో అంతే మొత్తంలో దిగువకు వరదకు వదులుతున్నారు. ఎస్కేప్ గేట్ల ద్వారా 8 వేల క్యూసెక్కులు, సరస్వతి కాలువకు 650 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 200, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఇన్ఫ్లో, ఔట్ఫ్లో సమానంగా ఉండడంతో ప్రాజెక్ట్ నీటిమట్టం నిలకడగా ఉంది. కాకతీయ కాలువకు ప్రస్తుతం నీటి విడుదలను నిలిపేశారు. జలాశయం నీటినిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం అంతేస్థాయిలో నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు.

# ఆయిల్ ఫాం సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి, అక్టోబర్ 29 ( మనం జిల్లా ప్రతినిధి ): ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ హిందూస్తాన్ యూనిలివర్ ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో వ్యవసాయ ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సును బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., ఏపీసీ ఆదేశాల మేరకు ప్రతి వ్యవసాయ ప్రాథమిక సంఘానికి 100 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యం ఇవ్వడం జరిగిందని, ఆయిల్ పామ్ పంట సాగు, నాటడం, చీడపీడల నివారణ చర్యలు, మార్కెటింగ్ గురించి ప్రతీ ఒక్క అంశం పై అవగాహన కలిగి ఉండాలని, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయ వనరుగా మారుతుందని, దీనిని శాస్త్రీయ పద్ధతుల్లో చేపట్టాలని సూచించారు. అలాగే, ఈ రంగంలో ప్రభుత్వం, సహకార సంఘాలు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ పంట యొక్క ఆర్థిక ప్రాధాన్యత, సాగు పద్ధతులు, నీటి వినియోగం, వాతావరణ అనుకూలత, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, మార్కెట్ అవకాశాల పై సంబంధిత అధికారులు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా కోపరేటివ్ అధికారి రామ్మోహన్, పాక్స్ కార్యదర్శులు, వ్యవసాయ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన, ఉద్యాన విస్తరణ అధికారులు, ఆయిల్ పామ్ ప్రతినిధులు, డ్రిప్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# ఫారెస్ట్ అధికారులు నిజాం రజాకార్ల వారసుల్లా వ్యవహారం

- కాంగ్రెస్ ప్రభుత్వం పోడు రైతుల సమస్యలకు చర్యలు తీసుకున్నా అధికారులు రైతులను వేధిస్తున్నారని వ్యాఖ్య.
- సమస్య పరిష్కారం దిశగా కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ, నర్సింగ్ రావులు ముందుకు రావాలి. - సిపిఎం

కామారెడ్డి, అక్టోబర్ 29 ( మనం జిల్లా ప్రతినిధి): కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్ గ్రామంలో కబ్జాలో ఉన్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్, వ్యాకాస జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు డిమాండ్ చేశారు. 2005కి ముందు కబ్జాలో ఉన్న వారందరికీ హక్కులు ఇవ్వడానికి తెలంగాణ ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని పేర్కొంటూ, ఫారెస్ట్ అధికారులు పంటల్ని ధ్వంసం చేస్తూ బోరుబావులు, పైప్లైన్లను పీకేస్తూ నిజాం రజాకార్ల వారసుల్లా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, అధికారులు ఒత్తిడి చేసి రైతులను ఆత్మహత్యలకు దారి తీసేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పరిస్థితి మారకపోతే ఫారెస్ట్ జిల్లా కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ, నర్సింగ్ రావులు సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జి. రమేష్, నర్సింలు, నగేష్, కోలపురం బాబు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో విషాదం

**– పాముకాటుకు చిన్నారి మృతి**

బాన్సువాడ, అక్టోబర్ 29 (మనం న్యూస్):కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలంలోని కాలునాయక్ తండాలో బుధవారం ఉదయం దారుణ ఘటన చోటుచేసుకుంది. పులిగుండు తండా పంచాయతీ పరిధిలోని కాలు నాయక్ తండాకు చెందిన చౌహాన్ సరస్వతి (8) పాముకాటుకు బలైంది. ఉదయం వాంతులు చేయడంతో తల్లిదండ్రులు గమనించగా, కుడికాలిపై పాముకాటు గుర్తులు కనిపించాయి. వెంటనే బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, ప్రాథమిక చికిత్స చేసి అనంతరం నిజామాబాద్ జీజీహెచ్కు రిఫర్ చేశారు. అయితే మార్గమధ్యంలో దుర్కి వద్ద చిన్నారి మృతి చెందింది. ఈ ఘటనపై తండ్రి చౌహాన్ శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తుల శ్రీధర్ తెలిపారు.



# నేడు కామారెడ్డి ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో హరితన్ హ్యాకథాన్-2025

**– జిల్లాలోని అన్ని డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థులు పాల్గొనాలి.**

**– జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి.**

కామారెడ్డి టౌన్, అక్టోబర్ 29 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణంలోని ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నేడు హరితన్ హ్యాకథాన్-2025 నిర్వహించనున్నారు. తెలంగాణ నేషనల్ గ్రీన్ కారప్స్ ఆధ్వర్యంలో ఈ-వెస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమం భాగంగా హరితన్ హ్యాకథాన్-2025 నేడు ఉదయం 10 గంటలకు నిజాంసాగర్ రోడ్లోని ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని డిగ్రీ, పీజీ, ప్రొఫెషనల్ కళాశాలల విద్యార్థులు పాల్గొనాలని జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి తెలిపారు. పాల్గొనే విద్యార్థులు తమ కళాశాల ఐడీ కార్డు, ఆధార్ కాపీ, మరియు ఈ-వెస్ట్ మేనేజ్మెంట్కు సంబంధించిన కాన్సెప్ట్ నోట్ తీసుకురావాల్సి ఉంటుందన్నారు. వినూత్న ఆలోచనలు సమర్పించిన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికేట్లు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాల కోసం 9440414250ను సంప్రదించాలని సూచించారు.



# రక్త దానం చేస్తే ప్రాణదానం చేసిన వాళ్ళం అవుతాం

**– ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి**



ఎల్లారెడ్డి, అక్టోబర్ 29 (మనం న్యూస్): రక్తదానం చేస్తే ప్రాణదానం చేసిన వాళ్ళం అవుతామని ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎస్ఐ మహేష్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల భాగంగా బుధవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో ఎల్లారెడ్డి సర్కిల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 55 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం సీఐ రాజారెడ్డి మాట్లాడుతూ., ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఆయన సూచించారు. ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, ప్రతి ఒక్కరు ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటంలో తమ వంతు సహాయముగా రక్తదానం చేయండి ఇది మంచి కార్యక్రమం అన్నారు. రక్తదానం చేయడం ద్వారా మనం ఎందరికో కొత్త జీవనం అందించిన వారు అవుతారని అన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు సకాలంలో రక్తం అందక చాలామంది మృత్యువాత పడుతున్నారని తెలిపారు. యువత సన్మార్గంలో పయనించి శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ పోలీసులకు సహకరించాలన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు ఉండవని, పోలీసులు ప్రజల కోసమే 24 గంటల విధినిర్వహణలో ఉంటారన్నారు. అనంతరం మృతి చెందిన పోలీస్ అమరవీరులకు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్, నాగిరెడ్డిపేట ఎస్ఐ భార్గవ్ గౌడ్, లింగంపేట ఎస్ఐ దీపక్, గాంధారి ఎస్ఐ ఆంజనేయులు, ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బంది అనిల్ గౌడ్, బాలకృష్ణ, సాయికిరణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లింబాద్రి లక్ష్మి నరసింహ వారి గుట్టపై ఘనంగా ధ్వజారోహణం

**-అంగరంగ వైభవంగా లక్ష్మీ నృసింహుని బ్రహ్మోత్సవాలు**

బాల్కొండ, అక్టోబర్ 29 ( మనం న్యూస్): బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన లింబాద్రి గుట్టపై శ్రీ లక్ష్మీ నృసింహుని బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా భాగంగా లింబాద్రిగుట్టపై బుధవారం ధ్వజారోహణం కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మండపంలో గరుఢ పఠంపై స్వామివారి ఉత్సవ మూర్తుల ఎదుట ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. శ్రీహరికి అత్యంత ప్రీతిపాత్రమైన మహాపూజ, హోమాన్ని క్రియారూపంచే నిర్వహించారు. పట్టు వస్త్రంపై హోమపూజ నిర్వహించి సప్తదశ కలశ స్థాపన, శోడసోపచారముల పద్ధతిచే కలశంలోని జలంతో అభిషేకాలు నిర్వహించి ప్రాణప్రతిష్ఠ గావించారు. చతుర్వి దమైన అన్నాన్ని నైవేద్యంగా గరుడ్మంతుడికి ముద్దలుగా చేసి ధ్వజారోహణం అనంతరం వీటిని అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతుల మధ్య స్వామి వారికి శాస్త్రపద్ధతి ద్వారా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకొని ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా.. లింబాద్రిగుట్ట గోవింద నామస్మరణతో మారు మోగింది. భక్తులు జయజయ ధ్వానాలు చేశారు.గురువారం కుష్మండనవమి, స్వామివారి ఎదుర్కోలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త నంబి పార్థసారథి తెలిపారు.

# ట్రాఫిక్ అంతరాయంపై వ్యాపారులకు అవగాహన

భీంగల్, అక్టోబర్ 29 (మనం న్యూస్): పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న పండ్లు అమ్మేవారు మరియు కూరగాయలు అమ్మేవారికి మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, ఎస్ఐ సందీప్ బుధవారం అవగాహన కల్పించారు. తరచుగా బస్టాండ్ ప్రాంతంలో ప్రమాదాలు జరుగుతున్నందున ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పండ్లు అమ్మేవారిని మరియు కూరగాయలు అమ్మేవారిని అనువైన స్థలాలకు మార్చడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకోబడతాయని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానర్ ఆంజనేయులు, మేనేజర్ నరేందర్, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






# రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండి...




**- పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరాలు**

**- కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడలో విస్తృత రక్తదానం.**

**- మూడు కేంద్రాల్లో మొత్తం 195 యూనిట్ల రక్తం సేకరణ.**

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**




అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సమాజ సేవా స్ఫూర్తిని ప్రతిబింబించేలా కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారి రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో బుధవారం విస్తృత రక్తదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ పట్టణాలలో ప్రత్యేక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి, పోలీసులు, యువత, సామాజిక కార్యకర్తలు సహా అనేక మంది ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. మూడు కేంద్రాల్లో మొత్తం 195 యూనిట్ల రక్తం సేకరించబడింది. హాజరైన ప్రతి రక్తదాతకు అధికారులు ధన్యవాదాలు తెలుపగా, రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చని జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర పేర్కొన్నారు. రక్తదానం మనుషులలోని మానవతా విలువలను ప్రతిబింబిస్తుందని, ప్రతి ఒక్కరూ కనీసం సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. సమాజానికి ఆదర్శంగా నిలిచిన పోలీసు సిబ్బందిని, యువ రక్తదాతలను ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు ప్రజల్లో సహాయస్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. అమరవీరుల త్యాగస్ఫూర్తికి ఘన నివాళిగా నిర్వహించిన ఈ శిబిరాలు జిల్లా వ్యాప్తంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.




## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఐక్యతా యాత్ర



**- అక్టోబర్ 31న ఉక్కు మనిషి జయంతి సందర్భంగా కామారెడ్డిలో ఐక్యతాయాత్ర**

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు.**

ామారెడ్డి టౌన్, అక్టోబర్ 29 ( మనం న్యూస్ ) భారత మాజీ హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ నెల 31న కామారెడ్డిలో ఐక్యతా యాత్ర నిర్వహించనున్నట్టు బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఉదయం 7 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి జన్మభూమి రోడ్డులోని పటేల్ విగ్రహం వరకు యాత్ర చేపడతారని చెప్పారు.

స్వాతంత్ర్యం అనంతరం దేశ ఐక్యతకు పటేల్ చేసిన సేవలను స్మరించుకుంటూ యువకులు, జాతీయవాదులు, బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## బడా భీంగల్ పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ

భీంగల్, అక్టోబర్ 29 (మనం న్యూస్): భీమ్గల్ మండలంలోని బడా భీమ్గల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను స్థానిక మండల విద్యాధికారి డి.స్వామి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమ్మేటివ్ అసెస్మెంట్ గణిత పరీక్ష నిర్వహణను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించి, వంటగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. అలాగే ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తగు సూచనలు చేశారు. మండల విద్యాశాఖ అధికారితో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నీలారాణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.



## శ్రీ లంబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడ ముద్ద సమర్పణ

భీంగల్, అక్టోబర్ 29 (మనం న్యూస్): భీంగల్ కేంద్రం లోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం ద్వజారోహనం, గరుడముద్ద సమర్పణ కార్యక్రమం ఆలయ పూజారులు ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

**భీంగల్ స్థానికులకు ప్రత్యేక దర్శనం**

లింబాదరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవం సందర్బంగా భీంగల్ స్థానికులకు ఈ సారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు ఆలయ నిర్వాహకులు, ధర్మకర్తలు. నవంబర్ 4న భీంగల్ స్థానికులు తమ ఆధార్ కార్డు చూపించి ఈ ప్రత్యేక దర్శనం కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆధార్ కార్డులో తప్పకుండ భీంగల్ చిరునామా మాత్రమే ఉండాలని ఆలయ ధర్మ కర్త నంబీ పార్థసారధి స్పష్టం చేశారు.

## సప్త శక్తి సంగం కార్యక్రమ పుస్తకావిష్కరణ చేసిన డిఈఓ అశోక్

అర్మూర్, అక్టోబర్ 29 (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా డిఈఓ టి.అశోక్ ని కలిసి సప్త శక్తి సంగం కార్యక్రమం యొక్క అవగాహణ కల్పించారు. ఆయనతో కర పత్రం మరియు పుస్తక ఆవిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ., సరస్వతీ శిశు మందిరాలు చాలా మంచి కార్యక్రమాలు నిర్వహణ చేస్తున్నాయని, అందులో భాగంగా బుధవారం ఆవిష్కరణ చేసిన సప్త శక్తి సంగం కూడా చాలా గొప్ప కార్యక్రమం అని, మహిళల్లో వివిధ అంశాల పట్ల అవగాణ కల్పిస్తూ సమాజ సేవలో శిశు మందిరాలు ముందుంటున్నాయని కొనియాడారు. మహిళలకు కుటుంబ ప్రభోదన్ మరియు పర్యావరణం పై అవగాహనా చాలా గొప్ప అంశం అని డిఈఓ అశోక్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రవినాథ్ , కోశాధికారి కీర్తి సుదర్శన్ , ప్రభంద కారిణి కమిటీ కార్య దర్శి ప్రసన్న కుమార్ గౌడ్, మేనేజ్మెంట్ భాను తేజ్, ప్రిన్సిపల్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

